క్లుప్తంగా

నేడు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు

సత్తెనపల్లి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15 వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి అంబటి రాంబాబు కార్యాలయ వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపాయి. కంటెపూడి, కొమెర పూడి, పట్టణంలోని తాలూకా సెంటర్, వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాలకు, విగ్రహాలకు నివాళులర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా అంబటి రాంబాబు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

● ముప్పాళ్ళ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం సోమవారం ఉదయం 9 గంటలకు తహసీల్దార్ కార్యాలయం వద్ద నున్న వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

● అమరావతి: మండల కేంద్రంలోని కచేరి సెంటర్‌లో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద సోమవారం ఉదయం 9 గంటలకు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు

లక్ష పుష్పార్చన



నకరికల్లు: శ్రావణ మాసం మాస శివరాత్రి వేడుకలను ఆదివారం ఆలయాల్లో నిర్వహించారు. అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు పవన్‌కుమార్‌శర్మ, మరకత లింగ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాసరావు విశేష పూజలు చేశారు. విశేష ద్రవ్యాలు అభిషేకాలు గావించారు. అమ్మవార్లకు లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. స్వామివార్లను దర్శించుకున్న భక్తులు మొక్కులు చెల్లించారు.

పౌష్టికాహార మాసోత్సవం

ముప్పాళ్ళ: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఒ.అనంతలక్ష్మి అన్నారు. రాష్ట్రీయ పోషణ్ మహ 2024లో భాగంగా ముప్పాళ్ళ బీసీ సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవం ఆదివారం ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో అవగాహ ర్యాలీ నిర్వహించారు. మాదల బీసీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయలక్ష్మి పాల్గొని రక్తహీనత అనార్థలు వివరించారు.

పునరావాస కేంద్రంలో వైద్య శిబిరం

క్రోసూరు : క్రోసూరు జెడ్పీ పాఠశాల పునరావాస కేంద్రంలో పీహెచ్‌సీ డాక్టర్ సిరిచందన, ఆరోగ్య విస్తరణాధికారి శిఖా శ్యాంసన్, వైద్యసిబ్బంది జ్వరాలు ప్రబల కుండా ఆదివారం మందులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ సందర్శించారు. మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఋషి, ఆరోగ్య కార్యకర్త హైమావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

సత్తెనపల్లి: అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కౌలు రైతు సంఘం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ డిమాండ్ చేశారు. వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను ఆదివారం ఆయన పరిశీలించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు సముచిత స్థాయిలో పరిహారం చెల్లించి, ప్రభుత్వం ఆదుకోవాల డిమాండ్ చేశారు. కౌలు రైతులు పి మురళి, టి.వెంకటేశ్వర్లు, ఎం.రామారావు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి



సత్తెనపల్లి: పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు అన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సత్తెనపల్లి తాలూకా కేంద్రంలో జిల్లా కార్యదర్శి ఎస్కే ఎండీ ఇబ్రహీం అధ్యక్షతన నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా మక్కెన పాల్గొని, మాట్లాడారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. దీనిపై ఉద్యమాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం యునైటెడ్ పెన్షన్ స్కీమ్ (యుపీఎస్) పేరుతో అంకెల గారడీ చూపిస్తూ మరో కొత్త మోసానికి తెరలేపిందని విమర్శించారు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, జనసేన బీజేపీపై ఒత్తిడి తీసుకువచ్చి ఓపీఎస్ అమలుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కేఎస్ చక్రవర్తికి మెమోరాండం అందజేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బండి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు, సత్తెనపల్లి తాలూకా పరిధిలోని వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

జనజీవనం అస్తవ్యస్తం

● వర్షంతో పౌర జీవనానికి అంతరాయం
● పలు గ్రామాలకు స్తంభించిన రాకపోకలు
● ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు
● కొనసాగుతున్న పునరావాస కేంద్రాలు



సత్తెనపల్లి పట్టణంలో పొక్లెయిన్‌తో నీటి మళ్లింపు పనులు

సత్తెనపల్లి: అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రజలు ఇంటిపట్టునే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ సెలవు దినంగా ప్రకటించింది. విడవకుండా కురుస్తున్న వర్షానికి చిరు వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షపు నీటితో డ్రెయిన్లు పొంగి పొర్లుతున్నాయి. ఇటుక బట్టీలు మూతపడ్డాయి. వరి పంటకు ఎటువంటి నష్టం లేదని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. వర్షంతో వైరల్‌జ్వరాలు విజృంభిస్తున్నాయి. సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు 550 నుంచి 600 ఓపీ ఉంటే వీరిలో ఎక్కువమంది జ్వరంతో బాధపడుతున్నట్లు ఆస్పత్రి వర్గాల ద్వారా తెలుస్తుంది. జ్వరాలు మరింత పెరిగే అవకాశం ఉంది.

● నకరికల్లు: శుక్రవారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు మండలంలో భారీ వర్షం కురిసింది. వర్షానికి ఈదురు గాలి తోడైంది. శివాపురం తండా రహదారిలో నకరికల్లు చెరువు సమీపంలో వర్షపు నీరు భారీగా చేరింది. నకరికల్లు–శివాపురం తండా, ఉదయ్ నగర్ కాలనీల మధ్య రాకపోకలు స్తంభించాయి. రెండు గ్రామాల ప్రజలు నర్సింగపాడు మీదుగా తిరిగి నకరికల్లు వస్తున్నారు. రాత్రంతా వర్షం కురవడంతో నకరికల్లు ఎస్సీ కాలనీలోని దేవంగి నాగేశ్వరరావు, దేవంగి యాకోబు, దేవంగి దానియేలుకు రెండు మట్టి మిద్దెలు నేల కూలాయి. వీఆర్వో సానా గౌరి పరిశీలించి, బాధితులకు రేషన్ పంపిణీ చేశారు. పరిహారం కోసం నివేదిక పంపిస్తామని తహసీల్దారు కె.పుల్లారావు తెలిపారు.

● అచ్చంపేట: స్థానిక అచ్చంపేట–కొత్తపల్లి మధ్య ఉన్న దోసపాటి చెరువుకు ఆదివారం ఉదయం గండిపడింది. చెరువులో మట్టి రవాణాకు చెరువుకట్టను కొంత మేర తవ్వారు. ఆ దారి మరికొంత తెగి గండి పడింది. చెరువు కింద పంటలు వేయకపోవడంతో నష్టం జరగలేదు. చెరువు నీరు వృథాగా పోయింది. అధికారులు ఆదేశాల మేరకు..గండిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చే చర్యలు చేపట్టారు.

● అచ్చంపేట: మండలంలోని కోనూరు, కస్తల గ్రామాల గొర్రెల కాపరులు కృష్ణానది లంక భూముల్లోకి జీవాలను తీసుకెళ్లారు. పులిచింతల ప్రాజెక్టు నుంచి సుమారు 7లక్షల క్యూసెక్కుల నిరు వదలడంతో వారు అక్కడ ఇరుక్కుపోయారు. తహసీల్దారు జి.శ్రీనివాసరావు ప్రత్యేక పడవలను ఏర్పాటు చేసి, జీవాలను, కాపరులను సురక్షితంగా గూటికి చేర్చారు.

సత్తెనపల్లి డివిజన్‌లో ఆదివారం ఉదయం 8:30 గంటలకు వర్షపాతం

మండలం	వర్షపాతం (మి.మీల్లో)
సత్తెనపల్లి	91.8
ముప్పాళ్ళ	186.0
రాజుపాలెం	128.8
నకరికల్లు	130.8
పెదకూరపాడు	136.0
అమరావతి	127.8
అచ్చంపేట	190.0
క్రోసూరు	167.4
బెల్లంకొండ	130.6

● అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నుంచి భారీగా నీటిని దిగువకు వదలడంతో సమీపంలోని కంచుబోడు తండా, జడపల్లి తండాలకు రాకపోకలు స్తంభించాయి. తాడువాయి వద్ద వాగు పొంగి పొర్లుతోంది. అచ్చంపేట నుంచి మాదిపాడుకు ఆర్టీసీ బస్సులు రద్దుచేశారు. కోనూరు, కస్తల గ్రామాల్లో పత్తి పొలాల్లోకి నీరు చేరాయి. ప్రాజెక్టు నుంచి విడుదలయ్యే నీటికి, అటవీ ప్రాంతం నుంచి వరద నీరు తోడయ్యే అవకాశం ఉంది. కృష్ణానదీ తీర ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

● అచ్చంపేట: స్థానిక తహసీల్దారు కార్యాలయానికి సమీపంలోని షేక్ జాన్ సైదా ఇల్లు పూర్తిగా పడిపోయింది. కట్టెబోయిన కోటిరత్నం నివాసం పాక్షికంగా దెబ్బతింది. శనివారం రాత్రే వీరు పక్కింట్లో తలదాచుకున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

● ముప్పాళ్ళ: గోళ్లపాడు ఎస్టీ కాలనీలోని పునరావాస కేంద్రంలోని నిర్వాసితులకు ఆదివారం భోజన సదుపాయాలను రెవెన్యూ శాఖ కల్పించింది. గృహాల మధ్య ఉన్న నీటిని కాలువల ద్వారా బయటకు పంపించారు. కేజీబీవీ పాఠశాల ఆవరణలో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండటంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. గోళ్ళపాడు, మాదల వద్ద చప్టాలపై రాకపోకలు యథావిధిగా కొనసాగుతున్నాయి.



సిబ్బందికి ఆదేశాలిస్తున్న సత్తెనపల్లి కమిషనర్ షమ్మి

● క్రోసూరు: ఊటుకూరు కప్పల వాగు, అందుకూరు గ్రామంలో ఎద్దు వాగు లోలెవల్ చప్టాల వద్ద ఆదివారం మరింత ఉధృతి ప్రవహిస్తున్నాయి. పోలీసులు, రెవెన్యూ అధికారులు వరద ప్రవాహాన్ని పర్యవేక్షించారు.

● రాజుపాలెం: మండలంలో ఆదివారం రెవెన్యూ అధికారులు డ్రెయిన్ల పూడిక తీత పనులను చేపట్టారు. మాచర్ల–గుంటూరు రహదారిపై అనుపాలెం వద్ద ఉన్న చప్టా వద్ద కాల్వలో తహసీల్దారు దుర్గేష్‌రావు పొక్లెయిన్ ద్వారా చెత్తాచెదారాన్ని తొలగించారు. గణపవరం–బలిజేపల్లి మధ్య ఎద్దు వాగు పొంగిపొర్లడంతో ఎస్ఐ వేణుగోపాల్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం పర్యవేక్షిస్తోంది. అత్యవసరమైతే తప్ప ఈ రోడ్డు మార్గంలో రావద్దని ఆంక్షలు విధించారు.



కొట్టుకుపోయిన పాటిబండ్ల-లింగంగుంట్ల రహదారి



పాటిబండ్లకు వెళ్లే రహదారిలో వర్షపు నీరు

పెదకూరపాడు: పెదకూరపాడు మండల వ్యాప్తంగా వర్ష భీభత్సం సృష్టించింది. పలు గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకుపోయ్యాయి. చప్టాలు కుంగిపోయాయి. పెదకూరపాడు, లింగంగుంట్ల రోడ్డు కొట్టుకుపోయి పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. పాటిబండ్లకు వెళ్లే రహదారి వర్షపు నీరుతో నిండి ఉంది. పెదకూరపాడు, 75త్యాళ్ళూరు, పాటిబండ్ల గ్రామాల్లో చప్టాలు కుంగి , గుంతలు పడ్డాయి. కంభంపాడు, పాటిబండ్ల, బలుసుపాడు గ్రామాల్లో వాగుల వెంట ఉన్న పత్తి, మినుము, వరి పంటలు నీటిలోనే తేలాడుతున్నాయి. 75 త్యాళ్ళూరు, కాశిపాడు రోడ్డు తారు కొట్టుకుపోయి కంకర రాళ్లు బయట పడ్డాయి. పాటిబండ్ల గ్రామానికి వెళ్లే రహదారిలోని విద్యుత్ స్తంభాలు పూర్తిగా నేలకొరిగాయి.

నిర్వాసితులను ఆదుకుంటాం



అచ్చంపేట జెడ్పీ హైస్కూల్‌లోని పునరావాస కేంద్రంలో నిర్వాసితులకు భోజనం వడ్డిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

అచ్చంపేట: వరద ముంపు ప్రాంతాల నిర్వాసితులను ప్రభుత్వపరంగా తక్షణమే ఆదుకుంటామని, వర్షం పూర్తిగా తగ్గేంత వరకు మట్టి మిద్దెలు, పాత భవనాలు, శిథిలావస్థలకు చేరిన ఇళ్లలోకి వెళ్లవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోనే ఉండాలని పల్నాడు జిల్లా కలెక్టరు అరుణబాబు సూచించారు. ముంపునకు గురైన నిర్వాసితులకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని, ఎస్సీ, ఎస్టీ, వీరభద్ర స్వామి కాలనీలను, గండిపడిన దోసపాటి చెరువును ఆదివారం ఎస్పీ కె.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గడచిన 24 గంటల్లో 3,500 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైందన్నారు. నిర్వాసితులకు స్థానిక జెడ్పీ హైస్కూలులో పునరావస కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వర్షం మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ చెప్పారు. ముంపు ప్రాంతాల్లో ముందస్తుగా మెడికల్ క్యాంపులు నిర్వహించి, వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. కృష్ణా నది లెవెల్స్ పెరుగుతున్నందున తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలహెచ్చరించారు. లంక భూముల్లో మేత కోసం పశువులను తీసుకెళ్లిన కాపరులను రెవెన్యూ అధికారులు పడవల ద్వారా స్వస్థలాలకు చేర్చినట్లు చెప్పారు.

ప్రాణ నష్టం లేదు: ఎస్పీ

పోలీస్, రెవెన్యూ, ప్రజా ప్రతినిధులు సకాలంలో సమన్వయంతో పనిచేయడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. అమరావతి, అచ్చంపేట మండలాల్లో ఎక్కువగా వాగులు, వంకలు పొంగి పొర్లడం జరిగిందన్నారు. ఆదివారం వర్షం లేకపోవడం వల్ల రవాణా వ్యవస్థ యథాస్థితికి వచ్చిందని చెప్పారు. యువకులను బృందాలుగా ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేసిందని చెప్పారు. తమ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

ఆదుకుంటాం: ఎమ్మెల్యే భాష్యం

ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రానికి అధికారుల సాయంతో తరలించామని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. మరో మూడు రోజులపాటు వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా భోజన వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వర్షాలు తగ్గగానే పరిహారం ఇప్పించే విధంగా సీఎం చంద్రబాబుతో మాట్లాడతానని ఎమ్మెల్యే తెలిపారు. తహసీల్దారు జి.శ్రీనివాసయాదవ్, సీఐ వెంకట ప్రసాద్ అధికారులు వారి వెంట ఉన్నారు.



అనుపాలెం చప్టా వద్ద పూడిక తీత పనులు



అందుకూరు ఎద్దు వాగు ప్రవాహం



ఊటుకూరు వద్ద కప్పలవాగు ఉధృతి



బలిజేపల్లి వాగు వద్ద ఎస్డీఆర్ఎఫ్ బృందం

ఉగ్రరూపం దాల్చిన కృష్ణానది

● అమరావతి: పులిచింతల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయడంతో కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. ఆదివారం సాయంత్రానికి సుమారు 15 అడుగుల మేర నీటిమట్టం పెరగటంతో లోతట్టు ప్రాతాలు జలమయం అయ్యాయి. మండలంలోని పెదమద్దూరు, మునగోడు, అమరావతి, ధరణికోట, మల్లాది లోతట్టు ప్రాంతాల్లో పంటలు నీటమునిగాయి. రెండు వేల ఎకరాల పంటలు నీటమునిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అమరావతి, దిడుగు, మునగోడు, ధరణికోట లంకల్లో ఉన్న వారిని ప్రత్యేక పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. పెద మద్దూరు వాగు చప్టా పూర్తిగా నీట మునగటంతో విజయవాడ – అమరావతి రాకపోకలు నిలిచిపోయాయి. ధరణికోట గ్రామంలోని జైల్ సింగ్ కాలనీలో ఆరు బజారులలో నీరు నిలిచి ఉంది. స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లోని శిబిరానికి బాధితులను తరలించారు. అమరావతిలోని పల్లపు వీధి, సంధ్యా థియేటర్ బజారులలోకి వరద నీరు ప్రవేశించింది. ఇళ్లలోకి నీరు చేరటంతో వారిని పక్కనే ఉన్న మదివారి సత్రంలోకి తరలించారు.



అమరావతి వద్ద ఉధృతంగా కృష్ణానది



వాగు ఆక్రమణలతో నిలిచిపోయిన వరద నీరు



జైల్ సింగ్ కాలనీలో నిలిచిన వరదనీరు



నకరికల్లులో కూలిన మట్టి మిద్దె



నకరికల్లు-శివాపురం తండాల మధ్య చెరువును తలపిస్తున్న రోడ్డు



దోసపాటి చెరువుకు పడిన గండి



కోనూరులో సురక్షితంగా ఒడ్డుకు చేరిన జీవాలు



అచ్చంపేట: దెబ్బతిన ఇల్లు

పంటలో అంతర కృషి చేయాలి

మాదల(ముప్పాళ్ళ): తుపాను ప్రభావంతో పత్తి పొలాల్లో అంతర కృషి చేపట్టిన నిలిచిన నీటిని బయటకు పంపి, ఆరబెట్టాలని జిల్లా వ్యవసాయ అధికార కార్యాలయం ఏడీఏ రవికుమార్ చెప్పారు. మండలంలోని మాదల, ముప్పాళ్ళ, గోళ్ళపాడు గ్రామాల్లో ముంపునకు గురైన పత్తి పొలాలను ఆదివారం పరిశీలించారు. మల్టీ–కే 10 గ్రాములు లేదా పోలిఫీడ్(19–19–19) గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు, 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఆకుమచ్చ, బ్యాక్టీరియా తెగుళ్ల నివారన చర్యలు సూచించారు. ఆశించే అవకాశం ఉంది కనుక సీఓసీ30 గ్రాములు, ప్లాంటమైసిన్ 1గ్రాము 10లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. సత్తెనపల్లి ఏడీఏ ఎస్.శ్రీధర్‌రెడ్డి, జిల్లా వనరుల కేంద్రం ఏఓ పి.ప్రవీణ్, మండ ఏఓ ఎం.అరుణ పాల్గొన్నారు.



మాదలలో పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

పత్తి పంట పరిశీలన

రాజుపాలెం: మండలంలోని రెడ్డిగూడెం సమీపంలోని పత్తి, వరి పొలాలను ఏడీఏ రవికుమార్, మండల వ్యవసాయాధికారి పి.వెంకటనర్సయ్య ఆదివారం పరిశీలించారు. పత్తి పంటలో నిల్వ ఉన్న నీటిని అంతర కృషి చేసి పొలంఆరేలా చూసుకోవాలని తెలిపారు. బ్యాక్టీరియా, ఎండ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున పొటాష్ తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. వీహెచ్ఏ బి.రమేష్, రైతులు పాల్గొన్నారు.

● క్రోసూరు: వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు ఆదివారం ఏడీఏ హనుమంతరావు, ఏవో వేణుగోపాల్ మండలంలోని పీసపాడు, పారుపల్లి, క్రోసూరు, అనంతవరం గ్రామాల్లో పర్యటించారు. రైతులకు అధిక వర్షం నుంచి పంటలను కాపాడుకొనే చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతు సేవ కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ, ఏవో



● **రమణీయం..శింగరేశ్వర జలపాతం**

గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో మండలంలోని వెంకటాయపాలెంలో గల శింగరేశ్వర జలపాతం పరవళ్లు తొక్కుతోంది. కొండ శింగరేశ్వర స్వామి ఆలయం వద్ద కొండలపై నుంచి జాలువారుతున్న నీటి ప్రవాహం ప్రకృతి ప్రేమికులను పరవశింపజేస్తోంది. వంద అడుగుల ఎత్తు నుంచి పడుతున్న నీటి ధారలు ఆకట్టుకుంటున్నాయి.

– బెల్లంకొండ

సచివాలయానికి రాజకీయ పార్టీ ఫ్లెక్సీ



15వ సచివాలయంపై రాజకీయ పార్టీ ఫ్లెక్సీ

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని 15,16 వార్డులకు సంబంధించిన సచివాలయానికి రాజకీయ పార్టీల ఫ్లెక్సీని జనసేన పార్టీ నేతలు ఆదివారం ఏర్పాటు చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించే ప్రభుత్వ కార్యాలయాలకు ఎలాంటి రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదనే ఆదేశాలున్నప్పటికీ పట్టణంలోని వడ్డవల్లిలో ఏకంగా సచివాలయం పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాటు పలువురు నేతల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని కట్టారు. ఈ ఫ్లెక్సీ అధికారులకు కనిపించలేదు.